ఆంధ్రభూమి
ఆదివారం 22-2-1970

ఆదర్శ వివాహం

"పంతులుగారూ! మీ అబ్బాయి ఉత్తరం వ్రాశాడండి! అని టికీమండి, ఒ బాక్లెండ్ కవరొకటి విసిరి వెళ్ళి పోపోయాడు. పోస్టుమేన్ రంగయ్య.

సీతారామయ్యగారు కవరు చించి, చదవడం మొదలు పెట్టారు. చదువుతున్నకొద్దీ, ఆయన ముఖకవళికలు తీవ్ర రూపందాల్చాయి. కళ్ళు చింతనిప్పులై అవుతూంటే...

"ఏంవోయ్! ఇలారా!" అని కేకేశారు. భార్యని.

ఆవిడగదిలోకివచ్చి చూసి, "పిలిచారా! ఎందుకూ! ఏదో ఉత్తరం చూస్తున్నట్టున్నారు?" ఎక్కణ్ణుంచే మిటి?" అంటూ, ప్రశ్నమీద ప్రశ్న సంధించింది.

"ఆఁ...! రావోయ్! నీ సుపుత్రుడి దగ్గరనుంచే, నాకుడుపున చెడబుట్టాడు కెవ! ఎంతోటి మనకార్యం, తను బాగా చేశాడని, తలచుదమ్మా! అని వ్రాసున్నాడు!" అన్నారు

"ఏం రాశాడండీ! అట్లా చిందులు తొక్కుతున్నారు?"

"అదేలే! నా చింతులే నీకు కనబడతాయికాని, వాడుచేసిన ఆ వెధవపని కనబడదు. అన్నంతపని చేశాడు. వితంతువు పెళ్ళిచేసుకొని. కాకినాడలో కాపరం పెట్టాడుట. మనం వెళ్ళి, ఆయిన గారికాపరంచూసి ఆశీర్వదించాలిట! పెళ్ళికి పనికిరాకపాయాయాంగాని, ఆశీర్వదనానికి మనం కావాలా! అంటూ వ్యంగ్యంగా భార్యమీద విరుచుకు పడ్డారు సీతారామయ్యగారు.

వింటనే, "ఏదో చిన్నతనం! తెలియక చేసుంటాడు! మీరు పెళ్ళిచెబితే మాట వినకపోడు! అని మీవాత్సల్యమ్మగారింటుంటే....!

"ఆఁ...! చిన్నతనం! పెద్ద చెప్పావులే! ముప్పయిఅయిదేళ్ళు వచ్చినా నీకుచిన్నపిల్లాడలానే కనబడుతున్నాడు కాబోలు! ఆ యి నా, వాడెంతమంచి వింటాడే! మనమాట! పదేళ్ళనుంచి, పూరుళ్ళూ ఉద్యోగంచేస్తున్నవాడు. అదికాదు, పెళ్ళయిపోయాక, చెడిపోడేమిటే? వాడు చిన్నవమిటి! వితంతు నిరాహారం మన యింటావింటూలేదురా, అని కెత్తిపోరూ పెట్టుకొని చెప్పాను! కోడానికి, ఓతోడు ఎంత అవసరమో, నీకే తెల్సు! నువ్వుమళ్ళీ పెళ్ళి చేసుకుని జీవితాన్ని సుఖమయం చేసుకో!

"మీరు చెప్పిన దాన్లో నిజంలేకపోలేదు! కానీ నా విషయంలో మాత్రం కాదు!"

"ఎందుకు కాదు! ఎల్లకాలం బలంగానే ఉంటామా! ఏళ్ళు పైబడినకొద్దీ జవసత్వాలుడిగి, కాలాంగినా, చెయ్యొంగినా ఎవరు చేస్తారు? మీ అమ్మా, నేనూ ఎన్నాళ్ళుంటాము. కనుక నే చెప్పింది విను!

"సరే! మీరు చెప్పింట్లే చేస్తాను! కానీ! ఒక్క పరతు! ఏమిటనా?"

"అట్టం తీసుకోడాన్ని వీలులేదు! నేను భార్యపోయిన వాన్ని కాబట్టి ఒక భర్త పోయిన వితంతువునే చేసుకుంటాను!" అన్నాడు ప్రభాకర్.

కొడుకు సమాధానికి ఆదిరి పడుతూ, సీతారామయ్యగారు "ఇదేం బుద్ధిరా నీకు! మనయింటా, పంటా లేని పని చేస్తానంటావు! ఇట్లాగైనా నేను చెయ్యమన్నది! బంగారపు బొమ్మలాంటి పిల్లను ఇస్తామని వొస్తూంటే! ఇలాంటి పెడబుద్ధులు పుడుతున్నవేమిరా?

"ఇది పెడబుద్ధికాదు!"

"కాక మరేమిటి! ఎక్కడయినా విన్నామా! మన బోటి సాంప్రదాయం కల కుటుంబాలలో ఎవరూ చెయ్యగా చూశ్శారు! అదికాకుండా. మగవాడికి-భార్యపోతే, వివాహంచేసుకోడం అవాదిగా వస్తున్నది. భర్త పోతే, వివాహం చేసుకోడానికి స్త్రీలకిఅర్హత లేదు."

"మగవాడికున్న అర్హత, స్త్రీలకు మటుకు ఎందుకు లేదు? ఇది పరకు నుంచి వొస్తున్నంత మాత్రానా, ఇప్పుడు మార్చకూడదన్న మాటేమిటి! ఏవయినా, నా నిర్ణయం మాలదు ఇష్టం అయితే, మీరే చూసి చెయ్యండి! లేకపోతే నేను చూసుకుని చేసుకుంటాను!

"నువ్వు నన్ను వెధవపనికి, నేను సహాయం చెయ్యాలిట్రా! నాకంతలో ప్రాణం ఉండగా, నేను అపని మాత్రం చెయ్యను, ఒరెయ్! ఇదే నువ్వుచేస్తే, ఎంత, తెలవంపులు రా? పెళ్ళికెదిగున్న లక్ష్మికి పెళ్ళవుతుందా?"

"లక్ష్మికి పండీ! బంగారపు బొమ్మలా గుంటుంది! లక్ష్మికళ తాండవిస్తూంటుంది. దాని మొహంలో! చూడగానే, ఎవ్వరైనా చేసుకుంటారు."

"ఆఁ....! చేసుకుంటాయి! నువ్వు చెయ్యదల్చుకున్న పనిచింటే, ఎవ్వరూ మనకడప తొక్కరు! ఇదిగో నా ఆస్తిలో చిల్లిగవ్వకూడా, నీకిక్కనియ్యను! పో! ఏంచేసుకుటాంవో పో! నీముఖం నాకు చూపించకు! అంటూ, కోపం, బాధ, అవమానం మిళితంకాగా, హాల్లోకి నడిచారు సీతారాయ్యగారు అది నాకు తెల్సు! ఆ స్త్రీ మీస్వాంతం! మీరెమయినా నేనుకోండి! అనిఅంటూ తల్లీ, చెలెలు పిలుస్తున్నా వినిపించుకోకుండా బయటికి నడిచాడు ప్రభాకర్.

ఈ జరిగిన సంభాషణంతా కొడుకు ఉత్తరం చూడగానే, ఒక్క సారి సినిమా రీలులా, మనస్సులో, మెదిలింది, సీతారామయ్యగారికి.

ప్రభాకర్, రాజమండ్రి వళ్ళి, వితంతు శరణాలయాధికారులకు తన ఉద్దేశ్యం చెప్పాడు. అప్పుడు అక్కడే ఉన్న నలుగురు అమ్మాయిలను చూపించారు. శరణాలయాధికారులు అందులో నన్నగా, బాగుగా, తెల్లగా ఉన్న "సుధ" అతిన్ని ఆకర్షించింది. సుధ చిన్న ప్రమాదానికి గురై తనిపోయాడనీ, అ తమామలు ఆదరించక పోడంతో, తల్లితండ్రి లేక పోవడంతో, ఈ శరణాలయంలో చేరిందనీ. అప్పటి అధికారులు చెప్పగా విన్నాడు.

ఆమెతో ప్రత్యేకంగా మాట్లాడి ఆమె ఉద్దేశ్యంకూడా కనుక్కోవాలని, శరణాలయాధికారుల అనుమతి తీసుకుని, ఆమెతో..... ..

"మాదువారిన నా జీవితానికి "సుధను" చిలికిస్తారని ఆశిస్తున్నాను! సుధాదేవిగారూ!" అన్నాడు.

మాటలతో, సుధ చెక్కిళ్ళు కెంపులయ్యాయి "నాకుచాలా సంతోషంగా ఉంది." మీమాటలు వింటుంటె, మళ్ళీ సంసారజీవితంపై మమత కలుగుతోంది. అయినా, నాజీవితం, మీకు తెలిసే మాట్లాడుతున్నారా? అంది. సుధ

"మీజీవితంతో, నాకుసమ్మతం లేదు. చూడగానే, మీరునాకునచ్చారు. వితంతువును చేసుకుంటానని, నాన్న గారితో దెబ్బలాడివచ్చాను! మీరు నా జీవితభాగస్వామి కావాలి! ఏవంటారు? సుధాదేవి!"

"ఏమంటాను!" అని కళ్ళుదిళ్ళు పెట్టుకుంది.

ప్రభాకర్ దగ్గరకు వచ్చి, "నాకు తెల్సు! ఇవి ఆనందబాష్పాలని! మీరు నిశ్చింతిగా ఉండండి!" అని మునివేళ్ళతో ఆమె కన్నీళ్ళు తుడిచాడు.

శరణాలయాధికారుల ఆమోదంతో సుధా, ప్రభాకరులకు, ఆదర్శవివాహం జరిగింది.

సుధాప్రభాకరులు, కాకినాడలో,

(మిగతా 4వ పేజీలో)

భువనగిరి దుర్గం

భువనగిరి నలగొండ జిల్లాలోని తాలూకా కేంద్రము హైద్రాబాదు నుండి విజయవాడకు పోవు దారియందు 30 మైళ్ళ దూరమందున్నది. తెలంగాణా ప్రాంతమందు గొప్ప గిరిదుర్గముగా పేరొందిన కోట ఈనాడు కాలమహా ప్రవాహమందు జీర్ణమగుచున్నది.

ఈ కోట నిర్మించుటకొక ఐతిహ్యము కలదు. భువనగిరి ప్రాంతమందు ఒక హిందూరాజు కోటకట్టుట కనువగు ప్రదేశము కొఱకు వెదుకుచుండెనట. ఇప్పుడు కోటవున్న కొండచుట్టును ఒక తీగె అల్లుకొని వుండెనట. ఆ ప్రాంతి మంతియు, ఏకాణ్యముతో నిండియుండెనట. రాయగిరి కొండలలో ఆ రాజు కోటకట్టుచుండగా పోనయ్య, అను గొలవాడు ఈ కొండను చూపినట. ఆ కొండచుట్టు అల్లుకొనియున్న తీగెను దిగ్గమెనర్చగా ఏకశిలగానున్న ఈ కొండ కనిపించెను. దానిపై కోట నిర్మించి, పోనయ్య, అతని భార్యైన గిరమ్మ జ్ఞాపకార్థముగా భోనగిరి అను పట్టణము నిర్మించిరట.

ఈ దుర్గము పశ్చిమ చాళుక్యుల కాలమునుండి ప్రసిద్ధిచెందినది. కాకతీయులు, ముసునూరు వంశమువారు, రెడ్డిరాజులు, బహమనీ సుల్తానులు, విజయనగరరాజులు ఢిల్లీసుల్తానులు వరుసగా పాలించిరి.

తొలివసమల్ల విక్రమాదిత్యుని (క్రీ॥శం 1076-1126) దాన శాసనమొకటి లభించినది. భువనగిరి సేనానాయకుడైన "లక్ష్మీదేవయ్య, సోమేశ్వరదేవునికి నాట్యస్వామి విక్రమ శకము 36 (క్రీ॥శం. 1112)న కొంత భూమిని దానమిచ్చెను. రెండువేల గ్రామసీమల రాజధానియైన కొలనుపాక, మహామండలేశ్వరుడైన కుమార సోమేశ్వరుని పాలనలో ఈ భువనగిరి ఉండెను.

కాకతి రుద్రదేవ మహారాజు (క్రీ॥శ॥ 1158-1195) కాలములో భువనగిరి రాజధానిగా ముచికుందనీమను గొబుద్దారెడ్డి సామ్రాజ్య మొకటి కలదు. కిల్వాణీరాజైన తైలపుణి ఓడిండమలో రుద్రదేవునికి బుద్దారెడి సహాయమొనర్చెను.

క్రీ॥శ॥ 1351లో మహమ్మదు బిన్ తుగ్లక్ చనిపోయెను. ఢిల్లీసుల్తానుల పరిపాలనలోనున్న దక్షిణ ప్రాంతము వంతటిని బహమనీ సుల్తానగు అల్లావుద్దీన్ హసన్ గంగూ (క్రీ॥శ॥ 1347-1359) జయింపసమర్థుడై ఓరుగల్లుపై దండయాత్ర పలికెను. భువనగిరి, దాని కొరువుగానున్న కోటల జయించి దేశమంతయు ధ్వంసమొనర్చి దేవాలయములమాల త్రోయించి బాటి స్థానమున మసీదుల నిర్మించెను.

అల్లావుద్దీన్ హసన్ గంగూమరణించిన తర్వాతతనికుమారుడుహుమాయూన్ షా రాజయ్యెను. ముసునూరు కాపయనాయకుని కుమారుడు వినాయకదేవుడు అలావుద్దీన్ తీసుకొన్న భువనగిరిని, మరికొన్ని కోటలను జయించి ఆ పయనాయకుని అధికారము క్రిందకు తెచ్చెను.

వరంగల్లు జిల్లాలోని ఏటూరునాగారం కడ జరిగిన యుద్ధములో కాపయ నాయకుడు వీరమరణం పొందెనట. ఆ ప్రాంతి మంతియు, వీరాధిక్యముతో నిండియుండెనట. రాయగిరి కొండలలో ఆ రాజు కోటకట్టుచుండగా పోనయ్య, అను గొలవాడు ఈ కొండను చూపినట. ఆ కొండచుట్టు అల్లుకొనియున్న తీగెను దిగ్గమెనర్చగా ఏకశిలగానున్న ఈ కొండ కనిపించెను. దానిపై కోట నిర్మించి, పోనయ్య, అతని భార్యైన గిరమ్మ జ్ఞాపకార్థముగా భోనగిరి అను పట్టణము నిర్మించిరట.

ఈ దుర్గము పశ్చిమ చాళుక్యుల కాలమునుండి ప్రసిద్ధిచెందినది. కాకతీయులు, ముసునూరు వంశమువారు, రెడ్డిరాజులు, బహమనీ సుల్తానులు, విజయనగరరాజులు ఢిల్లీసుల్తానులు వరుసగా పాలించిరి.

తొలివసమల్ల విక్రమాదిత్యుని (క్రీ॥శం 1076-1126) దాన శాసనమొకటి లభించినది. భువనగిరి సేనానాయకుడైన "లక్ష్మీదేవయ్య, సోమేశ్వరదేవునికి నాట్యస్వామి విక్రమ శకము 36 (క్రీ॥శం. 1112)న కొంత భూమిని దానమిచ్చెను. రెండువేల గ్రామసీమల రాజధానియైన కొలనుపాక, మహామండలేశ్వరుడైన కుమార సోమేశ్వరుని పాలనలో ఈ భువనగిరి ఉండెను.

కాకతి రుద్రదేవ మహారాజు (క్రీ॥శ॥ 1158-1195) కాలములో భువనగిరి రాజధానిగా ముచికుందనీమను గొబుద్దారెడ్డి సామ్రాజ్య మొకటి కలదు. కిల్వాణీరాజైన తైలపుణి ఓడిండమలో రుద్రదేవునికి బుద్దారెడి సహాయమొనర్చెను.

క్రీ॥శ॥ 1351లో మహమ్మదు బిన్ తుగ్లక్ చనిపోయెను. ఢిల్లీసుల్తానుల పరిపాలనలోనున్న దక్షిణ ప్రాంతము వంతటిని బహమనీ సుల్తానగు అల్లావుద్దీన్ హసన్ గంగూ (క్రీ॥శ॥ 1347-1359) జయింపసమర్థుడై ఓరుగల్లుపై దండయాత్ర పలికెను. భువనగిరి, దాని కొరువుగానున్న కోటల జయించి దేశమంతయు ధ్వంసమొనర్చి దేవాలయములమాల త్రోయించి బాటి స్థానమున మసీదుల నిర్మించెను.

అల్లావుద్దీన్ హసన్ గంగూమరణించిన మైనర్చి సోమకుల పరశురామ, అను బిరుదు వహించిన అనహోతనాయిని కుమారుడు సర్వజ్ఞసింగ భూపాలుడు రాయ భువనగిరి ప్రాంతమును పాలించెను.

పిల్లలమర్రి పినవీరభద్రకవి తన కృతిమినీ భారతిమునందు పాలకుర్తి సింగమనాయకుల రాయలు (క్రీ॥శ॥ 1485-1490) భువనగిరిని జయించినట్లు చెప్పినాడు.

మహి కవకాన్ప్రతిమాన ధైర్య జగదేక స్తుత్యి సౌభాగ్యమో
హనలీలానవపంచ బాణ నిజబాహా
శౌర్య వీరావిరాజి
సయోపాయ విహార భోనగిరి చెంబీ
కొంగు, ధారాపురీ
వెసుగొండాజ్య బిరుదు దుర్విహరణ
శ్రీంబ్రత్రితా పోదయా!

బహమనీ సుల్తాను అల్లావుద్దీన్ కుమారుడు హుమాయూన్ రాజ్యమునకు రాగానే పేరకొండ, దుర్గమును ముట్టడించెను. వెలమనాయకుడైనవిలియం నీదు కపిలేశ్వర గజపతి సహాయమరించెను. కపిలేశ్వర గజపతి కుమారుడగు హంవీరుడు, తనతండ్రి బలముతో వెలమవీరుల సహాయార్థము దేవరకొండకు వెళ్ళెను. వెలమల, గజపతుల సేనలు బహమనీ సేనల చీకాకుపర్చి తెలంగాణాలోనున్న కోట లన్నింటిని జయించెను. రాజాచలము, భువనగిరి, ఓరుగల్లు కోటలన్ని జయింపబడెను.

మలిక్ మలీకతుబుల్ ముల్క్, సులాన్ మలీకతుబు షా (క్రీ॥శ॥ 1512-1543) అను పేరు గోలకొండ రాజధానిగా దాని పరిసర ప్రాంతాల పరివాలిస్తూ స్వాతంత్ర్యుడైనాడు. అప్పటికే తెలంగాణాలోని కొద్దిభాగముమాత్రమే బహమనీ సుల్తానుల క్రింద వుండి. మిగిలిన తెలంగాణాభాగము పూర్వాంధ్ర దేశము ఒరిస్సా రాజైన ప్రతాపరుద్ర గజపతి పాలనలో నుంచెను. తెలంగాణాలోని రాచకొండ, దేవరకొండ, ఓరుగల్లు భువనగిరి కంభంపెట్లు మొదలైన కోటలన్నియు గజపతులవే! విజయనగరాధీశ్వరుడైన శ్రీ కృష్ణదేవరాయలు కళింగముపైదండెత్తినప్పుడుపూర్వాంధ్ర దేశములో నున్న గజపతుల దుర్గాలన్ని మిస్తున్న తిరుణంలో సుల్తాన్ కులీ కుతుబ్ షా తెలంగాణాలోని గజపతుల కోటలాక్రమించినాడు. అప్పటినుండి భువనగిరి గోలకొండ రాజ్యములో చేరిపోయినది.

ఢిల్లీ పాదుషాయగు బహదూర్ షా తిర్వాతతనికుమారుడుహుమాయూన్ షా రాజయ్యెను. ముసునూరు కాపయనాయకుని కుమారుడు వినాయకదేవుడు అలావుద్దీన్ తీసుకొన్న భువనగిరిని, మరికొన్ని కోటలను జయించి ఆ పయనాయకుని అధికారము క్రిందకు తెచ్చెను.

వరంగల్లు జిల్లాలోని ఏటూరునాగారం కడ జరిగిన యుద్ధములో కాపయ నాయకులు వీరమరణం పొందెనట. ఆ ప్రాంతి మంతియు, వీరాధిక్యముతో నిండియుండెనట. రాయగిరి కొండలలో ఆ రాజు కోటకట్టుచుండగా పోనయ్య, అను గొలవాడు ఈ కొండను చూపినట. ఆ కొండచుట్టు అల్లుకొనియున్న తీగెను దిగ్గమెనర్చగా ఏకశిలగానున్న ఈ కొండ కనిపించెను. దానిపై కోట నిర్మించి, పోనయ్య, అతని భార్యైన గిరమ్మ జ్ఞాపకార్థముగా భోనగిరి అను పట్టణము నిర్మించిరట.

ఈ దుర్గము పశ్చిమ చాళుక్యుల కాలమునుండి ప్రసిద్ధిచెందినది. కాకతీయులు, ముసునూరు వంశమువారు, రెడ్డిరాజులు, బహమనీ సుల్తానులు, విజయనగరరాజులు ఢిల్లీసుల్తానులు వరుసగా పాలించిరి.

తొలివసమల్ల విక్రమాదిత్యుని (క్రీ॥శం 1076-1126) దాన శాసనమొకటి లభించినది. భువనగిరి సేనానాయకుడైన "లక్ష్మీదేవయ్య, సోమేశ్వరదేవునికి నాట్యస్వామి విక్రమ శకము 36 (క్రీ॥శం. 1112)న కొంత భూమిని దానమిచ్చెను. రెండువేల గ్రామసీమల రాజధానియైన కొలనుపాక, మహామండలేశ్వరుడైన కుమార సోమేశ్వరుని పాలనలో ఈ భువనగిరి ఉండెను.

కాకతి రుద్రదేవ మహారాజు (క్రీ॥శ॥ 1158-1195) కాలములో భువనగిరి రాజధానిగా ముచికుందనీమను గొబుద్దారెడ్డి సామ్రాజ్య మొకటి కలదు. కిల్వాణీరాజైన తైలపుణి ఓడిండమలో రుద్రదేవునికి బుద్దారెడి సహాయమొనర్చెను.

క్రీ॥శ॥ 1351లో మహమ్మదు బిన్ తుగ్లక్ చనిపోయెను. ఢిల్లీసుల్తానుల పరిపాలనలోనున్న దక్షిణ ప్రాంతము వంతటిని బహమనీ సుల్తానగు అల్లావుద్దీన్ హసన్ గంగూ (క్రీ॥శ॥ 1347-1359) జయింపసమర్థుడై ఓరుగల్లుపై దండయాత్ర పలికెను. భువనగిరి, దాని కొరువుగానున్న కోటల జయించి దేశమంతయు ధ్వంసమొనర్చి దేవాలయములమాల త్రోయించి బాటి స్థానమున మసీదుల నిర్మించెను.

అల్లావుద్దీన్ హసన్ గంగూమరణించిన మైనర్చి సోమకుల పరశురామ, అను బిరుదు వహించిన అనహోతనాయిని కుమారుడు సర్వజ్ఞసింగ భూపాలుడు రాయ భువనగిరి ప్రాంతమును పాలించెను.

పిల్లలమర్రి పినవీరభద్రకవి తన కృతిమినీ భారతిమునందు పాలకుర్తి సింగమనాయకుల రాయలు (క్రీ॥శ॥ 1485-1490) భువనగిరిని జయించినట్లు చెప్పినాడు.

మహి కవకాన్ప్రతిమాన ధైర్య జగదేక స్తుత్యి సౌభాగ్యమో
హనలీలానవపంచ బాణ నిజబాహా
శౌర్య వీరావిరాజి
సయోపాయ విహార భోనగిరి చెంబీ
కొంగు, ధారాపురీ
వెసుగొండాజ్య బిరుదు దుర్విహరణ
శ్రీంబ్రత్రితా పోదయా!

బహమనీ సుల్తాను అల్లావుద్దీన్ కుమారుడు హుమాయూన్ రాజ్యమునకు రాగానే పేరకొండ, దుర్గమును ముట్టడించెను. వెలమనాయకుడైనవిలియం నీదు కపిలేశ్వర గజపతి సహాయమరించెను. కపిలేశ్వర గజపతి కుమారుడగు హంవీరుడు, తనతండ్రి బలముతో వెలమవీరుల సహాయార్థము దేవరకొండకు వెళ్ళెను. వెలమల, గజపతుల సేనలు బహమనీ సేనల చీకాకుపర్చి తెలంగాణాలోనున్న కోట లన్నింటిని జయించెను. రాజాచలము, భువనగిరి, ఓరుగల్లు కోటలన్ని జయింపబడెను.

మలిక్ మలీకతుబుల్ ముల్క్, సులాన్ మలీకతుబు షా (క్రీ॥శ॥ 1512-1543) అను పేరు గోలకొండ రాజధానిగా దాని పరిసర ప్రాంతాల పరివాలిస్తూ స్వాతంత్ర్యుడైనాడు. అప్పటికే తెలంగాణాలోని కొద్దిభాగముమాత్రమే బహమనీ సుల్తానుల క్రింద వుండి. మిగిలిన తెలంగాణాభాగము పూర్వాంధ్ర దేశము ఒరిస్సా రాజైన ప్రతాపరుద్ర గజపతి పాలనలో నుంచెను. తెలంగాణాలోని రాచకొండ, దేవరకొండ, ఓరుగల్లు భువనగిరి కంభంపెట్లు మొదలైన కోటలన్నియు గజపతులవే! విజయనగరాధీశ్వరుడైన శ్రీ కృష్ణదేవరాయలు కళింగముపైదండెత్తినప్పుడుపూర్వాంధ్ర దేశములో నున్న గజపతుల దుర్గాలాక్రమిస్తున్న తిరుణంలో సుల్తాన్ కులీ కుతుబ్ షా తెలంగాణాలోని గజపతుల కోటలాక్రమించినాడు. అప్పటినుండి భువనగిరి గోలకొండ రాజ్యములో చేరిపోయినది.

ఢిల్లీ పాదుషాయగు బహదూర్ షా

OSMANIA MATRIC

Classes for May and September '70 exam. have commenced.

Media provided: English, Telugu, Hindi and Urdu.

Separate Classes for ladies from 1 to 5 P.M.

Boys: 9 A.M. to 1 P.M.; Employees etc. 6 to 9 P.M.

PEOPLE'S TUTORIAL COLLEGE
Gunfoundry Road, Hyderabad-A.P.

అత్యవసర స్విచ్ నొక్కండి

మీ 'ఎవరెడి' టార్చి నుండి క్షణంలో నిశక్తిగల వెలుగు పొందండి
మీ కోసం రెడీగా 'ఫోకస్' చేయబడింది.

- సులభమైన వెల!
- విభిన్న రంగులు!
- ఎంచుకోడానికి వీలయిన ఎన్నో రకాలు, మాదిరీలు!

టైప్ 4501
రూ. 3.30
బ్యాటరీలు, స్థానిక పన్నులు అదనం



ఉత్తమమైనదే కోరండి—
ఎవరెడి
అడగండి

UNION CARBIDE

UC 3621

గ్రాంథిక భాషలో బోధన విద్యార్థి వికాసానికి అవరోధం

—కె.కె. రంగనాథాచార్యులు

డాక్టర్ దివాకర్ల వేంకటావధానిగారు పండిత పరిషత్తు వార్షికోత్సవ సభలో చేసిన అధ్యక్షోపన్యాసంపై డాక్టర్ చే మారి రామారావుగారి స్పష్టీకరణను విమర్శిస్తూ ఆంధ్రభూమి 13, 14 తేదీలలో వచ్చిన ప్రకటనను చదివాను. భాష విషయంలో వైయక్తిక దృక్పథాన్ని, వైజ్ఞానిక దృక్పథాలేని పండితుల అభిప్రాయాలను సమర్థించే పై ప్రకటనలను చూచిం తరువాత నాకు కలిగిన అభిప్రాయాలను పొందుపరుస్తున్నాను.

వ్యావహారిక భాషావాదులు నిజంగా జనవానికి దగ్గరగా వున్నారు. లేకపోతే వాళ్ళు వ్యావహారిక భాషావాదులనిపించుకోరు. భాష కాలాన్ని బట్టి, భౌగోళికాది వాతావరణాలను బట్టి తప్పక వికాసం చెందుతూ వుంటుంది. ఆ వికాసాన్ని గుర్తించిన వాళ్ళు వ్యావహారికభాషావాదులుగుర్తించని వాళ్ళు గ్రాంథిక భాషావాదులు. భాషలో జరిగే మార్పులు ఆ భాషలో సాహిత్య సృష్టి ప్రారంభమయ్యేవరకే జరుగుతాయనటం పరికాదు. ఉదాహరణకి ఉత్తర భారత భాషలను పరిశీద్దాం. ప్రపంచ సాహిత్యంలోనే అత్యంతప్రాచీనమైన చెప్పదగ్గ వైదిక సాహిత్యంలోని భాషలో విపిద మాండలిక రూపాలు కనిపిస్తాయి. వాటినే వైదిక ప్రాకృతాలన్నారు సహజమైన, సర్వజన వ్యవహార ప్రచురమైన ప్రకృతి భాష ప్రాకృతం అని నమిసాధువు అన్నాడు. వైదిక మాండలికాలలోంచి ఒక దాన్ని గుర్తించి సంస్కరించామని చెప్పిదాన్ని సంస్కృతం అన్నారు. (ఈభాష ఎప్పుడూ వ్యవహారంలోలేదు గ్రంథాల్లోతప్ప....) అలా సంస్కరించిన పండితి భాషలో ఆపాత మైన సాహిత్య సృష్టి జరిగింది. అయినా భాషా ప్రవాహం ఆగలేదు. ప్రథమ ప్రాకృతాలనదగిన వైదిక భాషల నుండి ద్వితీయ ప్రాకృతా లేర్పడ్డాయి. అందులో కూడా ఉన్నతమయిన సాహిత్యం వచ్చింది. అయినా ప్రవాహం ఆగలేదు. అపభ్రంశాలేర్పడ్డాయి. అందులో కూడా సాహిత్య సృష్టి జరిగింది ఆ తరువాత ఆధునిక ఉత్తర భారత దేశ భాషలేర్పడ్డాయి. వాటిలో కూడా ఉత్తమమైన సాహిత్యం వెలువడుతోంది ఇలా ఆయా భాషా పరిణామ దశల్లో సాహిత్య సృష్టి జరిగినా భాష మార్పు చెందుతూనే వుంది ఇతర భాషలలో గ్రాంథిక భాషలాగానే బోధనా, రచనా జరుగుతున్నాయనే వాళ్ళు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఆధునిక హిందీకి పూర్వ రూపాలనదగ్గ బ్రజ భాషలోగాని, మాగధీ భాషలోగాని బోధనా, రచనా చేస్తున్న మూర్ఖుణ్ణి ఒకన్ని చూపిస్తేచాలు. ఇక సాహిత్యం సంగతి ఒక భాషలోని ప్రాచీన సాహిత్యాన్ని, సాహిత్య పరిణామాన్ని భాషా పరిణామాన్ని ప్రత్యేక విషయంగా నేర్చుకోనే వాడిలాగూ ఆయా భాషా స్వరూపాలను గురించి తెలుసుకుంటాడు. పురా గ్రంథ పరిశీలనకు ఆ భాషా స్వరూపాన్ని తెలుసుకోవడం అవసరమౌతుందేమోగాని విషయ ప్రాధాన్యం గల విజ్ఞాన శాస్త్రం మొదలైన వాటిని నేర్చుటానికి ఆ భాష బొత్తిగా పనికిరాదు. అలా చేయిస్తామనటం అవసరమైన విషయాల నుంచి విద్యార్థులను విముఖుల్ని చేయటమే అవుతుంది

"అసలు వ్యావహారిక భాష అంటే ఏమిటో తెల్సుకోవలసిన అవసరంఉంది. వ్యావహారికం "తెలుస్తాంది" "చెప్పాడు" "వచ్చాడు" లాంటివి తెలుగు కర్ణకఠోరంగా వుంటాయని, అలాగే వచ్చిండ్రు "పోయిండ్రు" అనేవి ఇతర ప్రాంతాల వారికి కర్ణకఠోరంగా వుంటాయని గ్రామవాసులవారంటున్నారు. అయ్యా! భాగవతులవారూ! మీరు మరో ప్రాంతము వారితో మాట్లాడేప్పుడు మీభాష వారికి తర్కకఠోరంగా వుంటుందని గ్రాంథికంలో మాట్లాడుతున్నారా? అలా మాట్లాడకూడదేం? గ్రాంథికంలో మాట్లాడకున్నా మీభాషవారికి? వారిభాష మీకు అర్థంకావడంలేదా? కనీసం గ్రాంథిక భాషావాదులు పాఠాలను బోధించేప్పుడయినా గ్రాంథికం వాడుతున్నారా? నిర్బంధపాఠాలు గ్రాంథికంలో బోధించలేనప్పుడు రాయడానికిమాత్రం గ్రాంథికం కావాలా? అలాంటప్పుడు బోధించడానికోభాష, రాయడానికో భాష కావడంలేదా?

అర్థభేదాలుగల పదాలను గురించి ఆలోచిద్దాం మీరు గ్రాంథికభాషఅని భావిస్తున్న భాషలో రచింపబడ్డ ప్రాచీన గ్రంథాలలో సైతం ఒకే పదాన్ని భిన్నార్థాలలో వాడిన ఉదాహరణలు కోకొల్లలుగావున్నాయిగదా? అయినా సందర్భానుకూలంగా వాటికి అర్థం చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారే? నన్నెచోడుని కుమారసంభవంలో నిమంటువులకు కూడా అందని అరవ, కన్నడ పదాలున్నాయే? అయినా అవి పండితులకి ప్రమాణ గ్రంథాలయ్యాయి గదా? వాటిని అర్థం చేసుకోవడంలో లేని బాధ ప్రస్తుతం వ్యావహారిక భాషా విషయంలో కేకలుతగులుతోందా?

పాఠశాలల్లో, కళాశాలల్లో మీడియంగా గ్రాంథిక భాషవుండాలనడం కలాన్ని వెనక్కు నెట్టడమే. భాష అభిప్రాయ వినిమయ సాధనం. వివిధ విషయాలను నేర్చుకోవడానికి అది సాధనం మాత్రమే ఎలాంటి భాషలో బోధిస్తే, రాస్తే విద్యార్థి తక్కువ కాలంలో ఎక్కువ విషయాలను నేర్చుకోగలడో అలాంటి భాష బోధనా భాషగా వుండాలి. భాష ద్వారా విషయాలను నేర్చుకోవడం జరగాలి గాని గాని, గ్రాంథిక భాష యేదో తేల్చుకోవలసిన అవసరం ఏదని భాషావేత్తల వారంటున్నారు. వ్యావహారిక భాష అన్నప్పుడు జిల్లాభాషలు, తాలూకాభాష ఏర్పడుతుందనో వారి భయం. ఇక్కడే భాష విషయంలో వారికి సరియైన వైజ్ఞానిక దృష్టి లేకపోవడం బయటబడుతోంది. అసలు "వ్యావహారిక భాష"కీ "మాండలికాలకు" గల భేదాన్ని స్పష్టంగా గుర్తించలేక పోవడమే ఈ అపోహకు కారణం. మాండలిక భేదాలెన్ని వున్నా కొంచెం చదువు, సంస్కారం కలవారి భాష అన్ని ప్రాంతాల్లో ఒకే రకంగా వుంటుంది. ఒకవేళ మాట్లాడడంలో యాస కొంచెం వేరుగా వుంటుందేమోగాని రాయడంలో మాత్రం ఏమీ భేదం వుండదు. తెలంగాణా ఏకైక దినపత్రికగా వుండిన "గోలకొండ పత్రిక" ప్రస్తుతం తెలంగాణా ప్రజా సమితి వాళ్ళు నడుపుతున్న పత్రికలలోని భాషను, ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చే పత్రికలలోని భాషను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది.

ఇక రేడియో, సినిమా, వార్తా పత్రికలపంతి. ప్రస్తుతి వైజ్ఞానికయుగంలో పై సాధనలు భాషలో "కామన్ సెన్స్"ను కాపాడుతున్నాయనడంలో సందేహం లేదు. తెలంగాణా ప్రాంతం వారైన రచయితల భాషకీ, సర్కారు జిల్లాల రచయితల భాషకీ ఏమీ భేదం లేదు. అలాగే ప్రస్తుతం ప్రతి ప్రాంతం వారూ సినిమాలను చూచి సమానంగానే ఆనందిస్తున్నారు. ఈ విషయంలో ఒక ప్రాంతం వారు, మరొక ప్రాంతంవారిపై తమభాషనుబలవంతంగా రుద్దిఅన్యాయం చేశారనడం పొసాటు. అదిభాషలో అనుకూలతకోసం సహజంగా వచ్చిన మార్పేగాని రుద్దటంవల్ల వచ్చేదికాదు.

ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఆధునిక కాలంలో ఆంధ్రదేశంలో ఎక్కువ మంది ఉపయోగించే భాష ఏదంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఉపయోగించే భాష అని చెప్పవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఉపయోగించే భాష ఆంధ్ర భాష అని చెప్పవలసి వస్తుంది. ఆంధ్ర భాష అనగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఉపయోగించే భాష అని అర్థం. ఆంధ్ర భాష అనగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఉపయోగించే భాష అని అర్థం. ఆంధ్ర భాష అనగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఉపయోగించే భాష అని అర్థం. ఆంధ్ర భాష అనగానే

బోధనా భాష

(తెన పేజీ తరువాయి)

విషయాల ద్వారా భాషను నేర్పడం గాదు. అలాంటప్పుడు మాతృభాషలో విద్యాబోధన అనే ఉద్దేశ్యమే దెబ్బ తింటుంది. పూర్తిగా వ్యవహారికానికీ, నిత్యజీవితానికీ దూరమైన గ్రాంథిక భాషలో పుస్తకాలుండటంవల్ల ఆ భాషను చేదించుకోవడంలోనే విద్యార్థి మేధస్సు వ్రక్కలాంతమవుతుంది. ఇక విషయాలేం నేర్చుతాడు? మాతృభాష కాని ఇంగ్లీషులో కంటే మాతృభాషలో తొందరగా విద్య నేర్చుకోవచ్చునే కదా మాతృభాషను మీడియంగా ఎన్నుకున్నది? ఇంతకంటే ఇండ్లిషే నయంరా బాబూ! అని పించేటు చేయడానికి ప్రయత్నిస్తున్న ఈ గ్రాంథిక భాషావాదుల కంటే మాతృభాష రిహాబిలిటేషనైనా వున్నారా? వివిధ విషయాలను నేర్చు కోవలసిన విద్యార్థి నిమంటువుల శ్రమశాలలో పడితే ఇంక అసలు విషయాలేం నేర్వగలడు? అధికార భాషా విషయంలో కూడా ఇలాగే జరిగింది. కొంచెం చదువరా, రామరా నేర్చిన జనసామాన్యం కూడా తమ పనులు తాము నిర్వహించుకోవలసి రావడానికి తెలుగును అధికార భాషగా చేయమని కోరితే నియమాలూ నిబంధనలూ, నోటీసులూ, ఫారాలూ సామాన్యులకే కాదు, పండితులకూ డాంతుపట్టక అవి తయారుచేసిన వారి దగరకే పరుగెత్తవలసిన అవసరం వస్తోందికదా? ఇంగిషు అర్థంచేసుకోవలసి వాళ్ళు ఊరికోకరైనా వుంటారేమో గాని, ఆ భాషనర్థం చేసుకోవడానికి దాన్ని సృష్టించిన వారి దగ్గరకే వెళ్ళాలి కదా! ఇలా సజీవ భాషను పదలి కృత్రిమ భాషను విద్యార్థులు నెత్తిన రుద్దుతామన దం ప్రజా ద్రోహమే.

ఆంగ్లంలో శాస్త్రాల రచన గ్రాంథికంలో జరుగుతోందనం వాస్తవానికి దూరంగా ఆలోచించడమే. ఇంగ్లిషు భాషా స్వరూపాన్ని సరిగా అర్థం చేసుకోలేక పోవడమే. ఇంగ్లిషు మన వ్యవహార భాష కాకపోవడం వల్ల మనం అంకా పాత కాలంనాటి బ్రిటన్ ఇంగ్లిషులోనే కొట్టుకొని చస్తున్నాం గాని, అమెరికా మొదలైన దేశాలకు వెళ్ళి చూస్తే అక్కడ శాస్త్రాధ్యయనం ఎలాంటి ఇంగ్లిషులో జరుగుతోందో సాహిత్య సృష్టి ఏ భాషలో జరుగుతోందో తెలుస్తుంది.

భాగవతులవారు "అసలు తెలుగు నేర్చుకొనుటతోనే చెడిపోవుదురా?" అని వ్యావహారిక భాషా వాదులు అసలు తెలుగునే పద్దంటున్నట్టు, తామే తెలుగు తరపున వకాల్తా పుచ్చుకుంటున్నట్టు మాట్లాడుతున్నారు. రామారావుగారుతన వాదాన్ని సమర్థించుకోవడానికోసం తెలుగు కోగాని తన ప్రకటనను గ్రాంథికంలో ప్రయత్నించారు. వారి గ్రాంథికానికి కొన్ని వాక్యాలుదహరిస్తాను.

"కర్ణ కఠోరంగా ఉండును"

"ఇతర ప్రాంతాల వారికి కర్ణ కేయుఱుల కావు"

"ప్రచురింప బడిన విమర్శను చదివాను"

"ఇట్టి ప్రయోగాలు. తెలంగాణాలో తెలుగు సరిగా రాని మహమ్మదీయులే చేయుదురు"

ఇలా గ్రాంథికమూ, వ్యావహారికమూ కాని కృత్రిమ భాషలో తప్ప రచన చేయలేక, "గ్రాంథిక స్వరూపం" ఏమిటో? వ్యావహారిక వాదులుచెప్పున్న "వ్యావహారిక భాషా స్వరూపం" ఏమిటో తెలియక "గ్రాంథికం" "గ్రాంథికం" అని బిజన చేయడం ఆత్మవంచన, అవివేకం

వ్యావహారిక భాషా వాదులు వ్యావహారిక భాషా రచనతోనే భాషకూ, దేశానికీ, శాస్త్రాలకూ, జాతికీ లాభం కిడ్డిన్నుందనడం హాస్యమే గాని చిక్కదు. కాకపోతే గ్రాంథిక భాష పేరుతో నాలుగు కాలాల పాటు పీఠాలను అంటి పెట్టుకోవడానికి ప్రయత్నించే, మడి కట్టుకున్న, వాస్తవాన్ని తెలుసుకోలేని కొద్ది మందికిది చిక్కనే కలిగించవచ్చు

"కాలప్రవాహంతో భాష కొన్ని అత్యవసరమయిన మార్పుల కనరమయినా, అవి నియమబద్ధంగా, సర్వజనోపయోగముగా, సర్వజనామోదయోగ్యముగా నుండవలెను" అంటున్నారు భాగవతులవారు. మీరు అవసరమున్నా, అనవసరమున్నా కాలప్రవాహం భాషాప్రవాహం అనుదుమీరనూ త్రిరచన చేయకపోయినా ప్రకృతిలోని మార్పులు ఒక పద్ధతిలో జరిగినట్టే భాషలో మార్పు కూడా ఒక పద్ధతి ప్రకారమే జరుగుతుంది ఏమార్పైనా సర్వజనామోదయోగ్యంగానే జరుగుతుంది. వ్యావహారికాన్ని ప్రత్యేకంగా ప్రయత్నించి ఎవరో అందలమెక్కించనవసరంలేదు. గ్రాంథికాన్ని దించి అదే స్వయంగా అందలమెక్కి కూర్చుంటుంది.

ఇక వీ. రాచమీర దేవరవారి అభిప్రాయాలను పరిశీలిద్దాం. డా॥ దివాకర్ల వేంకటావధానిగారు పండితి పరిషత్తు సభలో ఏంచెప్పారో వివరిస్తూ వారన్న మాటలివి "శ్రీ అవధానిగారి యాశయము ప్రకారము వ్యావహారిక భాషను బాగా గ్రాంథికముగా మార్చవలెనని గాదు. తామాశించిన గ్రాంథిక భాషలో నైనను, శకటరేఫలు, అరిసున్నలుండి తీరవలెనని వారి పట్టుదలగాదు. పరితొందరు మహానుభావులు రాయోవు జూనియర్ కళాశాలలోని బోధనాభాషవ్యావహారికముగా మార్చుటకు ప్రయత్నించుచున్నారుగనుక శ్రీ వారు బోధనాభాషగ్రాంథికముగా నేయుండిన బాగుండునని తమ యాశయమును ప్రకటించియున్నారు" ఈ వాక్యాలను పరిశీలిస్తే, వారి అభిప్రాయాలు ఎంత పరస్పర విరుద్ధంగా వున్నాయో తెలుస్తోంది. బోధనా భాషను వ్యావహారిక భాషగా మార్చే ప్రశ్నే లేదు. అది ఎప్పుడూ వ్యావహారిక భాషగానే వుంది. ఇక బోధనా భాష గ్రాంథికం నుపుతేబాగుంటుందన్న విషయంలో "మాతృభాషలో విద్యాబోధన" అనే ఉద్దేశమే చెబుతుందని ఇది పరక్క చెప్పాను. ఇక ప్రాచీన సాహిత్యం సంగతి. తెలుగు సాహిత్యాన్ని, భాషా చరిత్రను ప్రత్యేక విషయంగా నేర్చేవాళ్లు, సాహిత్య పరిణామం. భాషా పరిణామం ఎలా వుంటుందో తెలుసుకోవటానికి వాటిని ఎలాగూ నేర్చుకుంటారు అవుతేవాటిని గురించి రాసేప్పుడు మళ్ళీ అభాషలోనే రాయాలని ఏముంది? అంత మాత్రాన ఆప్రాచీన గ్రంథాలను తగలెట్టాలని ఎక్కడా లేదు. ఇక్కడ ఇదివరకు వేసిన ప్రశ్నలనే మళ్ళీ వేస్తున్నాను. ప్రాచీన సాహిత్యాన్ని, గ్రంథాల్ని బోధించేప్పుడు ఎంతమంది గ్రాంథిక భాషలో బోధిస్తున్నారు? బోధించేప్పుడు లేని అడ్డం గాయటాని కొచ్చిందా?

గ్రాంథికభాష లేకపోతే, ప్రాథమిక శ్రేణి ఎం.ఏలు పి.హెచ్.డిల గతి ఏంకాను? అని వాపోతున్నారు దేవరవారు. కొంతమంది ఎం.ఏలను పోషించటానికా భాష? లేక జన సామాన్యానికి లాభం కలగజేయటానికా? ఎం.ఏలు కేవలం గ్రాంథిక భాషను నేర్చుంటటాని కేనా? ఆ భాషలోవుండే అపారసాహిత్యాన్ని, అందులోని ఉదాత్త భావాలని ఆలోచనలని తెలుసుకోవడానికి అందించడమేగదా అతడు చేయవలసిన పని. అలాగే ఆర్థిక రాజకీయాది విషయాలనేకం ఉన్నాయి. ఇలామనవి జీవితానికి అవసరమైన విషయాల్ని నేర్చడానికి భాష ఒక సాధనం మాత్రమే. అది వ్యవహారిక భాషలోనే సులభ సాధ్యమవుతున్నప్పుడు గ్రాంథికంలో బోధించాలనడం విద్యార్థి కాలాన్ని వృథా చేయడమే అవుతోంది. పైళ్లు నియమాలు, రాకెట్లు ప్రయోగాలు ఆధునిక కాలంలో తాతల కాలంలో లాగ బండి మీద ప్రయాణం చేస్తామనే వారుంటారా? ఉంటే వారిని బండెక్కి నెమ్మదిగా రమ్మనండి. మేం రాకెట్లెక్కి పోతాం

భాషా సౌందర్యం, మాధుర్యం జగిబిగుసలను గూర్చి మాట్లాడడానికి అసలు గ్రాంథిక భాషా వాదులకు అధికారి మే లేదు. నిజానికి సజీవమైన తెలుగు తీయదనం ఎక్కడవుందీ? జానపద సాహిత్యంలో వుంది; వాగ్గేయాలలో వుంది; యక్షగానాలలో వుంది; పదకవితల్లో వుంది. తెలుగు భాష అసలు మాధుర్యాన్ని, రుచి చూడాలంటే, సాహిత్యాన్ని, నిజమైన ప్రజాసాహిత్యాన్ని బయకు తియ్యండి.

"ముది విటులు విదవ లంజలు పద కవితలు మారుబాష బొపన వారల్" అని సజీవ సాహిత్యాన్ని నిరసించి, కృత్రిమ సాహిత్యాన్ని సృష్టించిన సంఘంలో ఉన్నత వర్గాలకు చెందిన, ఏపది మందిలో అందుబాటులో వుండే కవుల కృత్రిమభాషకు ఈప్రజాస్వామ్య యుగంలో ఏమాత్రం స్థానం లేదు.

కృత్రిమ అలంకారాలను, వేష భూషణలను వేసుకొన్న కావ్యకన్యకుల రంభా స్తంభాలను కుచకుంభాలను వేణీ ధి రాలనూ వూహించుకొని నిలాటాలు చేసే వీరికి, అసలు సహజమన్న సౌందర్య మాధుర్యం ఏం తెలుస్తుంది?

వ్యావహారిక భాషను ఎలాంటి స్థానమివ్వాలో చెపూ "మన యిండ్లలో పిల్లిపిల్లకు, పశువులకెటి స్థానమో అంగ పలెనో అట్లే వ్యావహారిక భాషకాయా స్థానములు శోపంగక తప్పినది కాదు" అని అంటున్నారు "దేవరి" వారు. వ్యావహారికభాషా వాదులు చెప్పేదీఅదే వ్యావహారిక భాషకు కావాలన్నా, పద్దన్నా నిత్యజీవితంలో సమున్నతమైన స్థానంవుంది. ఇక గ్రాంథిక భాషకు కరికరభవ్యాయ్యవ్యాళ భిలూ కాదు క్రూర మృగ పంచయంబుకు అరణ్యమునకల స్థానమేవుంది. కాకపోతే ఇది ఇలా వుంటుంది కాబోలు అని తెలుసుకోవడానికి ప్రదర్శనశాలల్లో పెట్టినట్లు పరిశోధకులకోసం, గ్రంథాలయాల్లో పురాణవస్తు ప్రదర్శనశాలల్లో వాటికి స్థానం కల్పించటం ఉచితంగావుంటుంది

"దానికొక (గ్రాంథిక భాషకు) పరిధి కలిగి వ్యాకరణ చంగోబద్ధమై యంటి చేతిభాషయొక్క రూపురేఖలు స్పష్టంగా ముఖముగా తీర్చిదిద్దబడియున్నది." అంటున్నారు దేవరవారు. దానికో పరిధి ఉన్నప్పుడు అది ఏకతోముఖంగానే వుంటుంది. కాని, సర్వతోముఖంగా ఎలా తీర్చిదిద్దబడుతోంది? తెలుగు భాషకు సమగ్రమైన వ్యాకరణమేలేదు. దాని పరిధిని దాటిరాలేనిభాష సర్వతోముఖమెలా అవుతుంది? ఇక ఛందస్సు సంతతి-కాలంతోపాటు విజ్ఞాన శాస్త్రాభ్యుదయంతోపాటు, పారిభాషిక్కరణంతోపాటు సహజంగానే మానవుని ఆలోచనలో భావాలలో మార్పు లొచ్చాయి. పాతకాలంలో పరిమితమైన భావాలకూ కవి సమయాలకూ సరిపోయేంతమాత్రమే పరిమితి ఛందస్సు లుండేవి. తరువాత మాత్రా ఛందస్సు వచ్చింది. కవిసమయాలలో ఎప్పటికప్పుడొస్తున్న మార్పులనుబట్టి, భావాల విశృంఖలతనుబట్టి, మాత్రా ఛందస్సు పరిమితుల్ని గూడా అధిగమించి కవిత కవితకైపు సాహిత్యం ప్రయాణం చేస్తోంది. శ్రీ శ్రీ చెప్పినట్లు. గణబద్ధ ఛందస్సునే బానిసయుగంనుంచి మాత్రా ఛందస్సనీ వ్యూదల్ యుగానికి, దాన్నుంచి వచన కవితకు అనే ప్రజాస్వామ్య యుగానికి సాహిత్యం ప్రయాణంచేస్తోంది. దానితోపాటే దానికి సాధనమైన భాషకూడా.

పత్రికల భాష పత్రికలకు నువుగాను, రేడియోల భాష రేడియోలకు సుగుణంగా వుంటే పరవాలేదట. ఎందుకంటే అవి పండితి పామరులకిద్దరికీ ఆమోదయోగ్యమట. ఈ పండితులెవరు? వారి ప్రపంచానికి అతీతులా? వారికేదైనా ప్రత్యేకమైన కులమూ, జాతీ అనేదివుందా? నీళ్ళుతమతమస్థానాల్ని నిలబెట్టుకోవడానికి గాంధిక భాషను వుపయోగించుకున్నట్టు కనిపిస్తోంది. లేకపోతే పత్రికల భాష, రేడియో భాష పండితపామరుల కిద్దరికీ ఆమోదయోగ్యమైనపుడు అదే భాష బోధనాభాషగా వుంటేఏం? ఇంకా ఎక్కువమంది నిజాన్ని అర్థించడానికి అవకాశం వుంటుందికదా? ప్రౌఢ అనేది, విషయంలోనూ భావంలోనూ వుంటుంది కృత్రిమమైన భాష అప్రౌఢతవుండదు. ప్రౌఢమైనభావాన్ని చెప్పడానికి సులభంగా రచయిత భాషను మలుచుకుంటాడు. ఉదాహరణకి చలం అభిప్రాయాల్ని వ్యతిరేకించే వారుకూడా అతని భాషలోని వాడినీ వేడినీచూసి గాదనలేక పోతున్నారు గదా! భావసంపద విస్తారంగా కలిగిన ఈ ఆధునిక యుగంలో పరిమితమైన శబ్దజాలం వాక్యరచనా విన్యాసంతో గ్రాంథిక భాషావాహం సరిపోదు.

దీనివల్ల తేలే విషయాలివి:—

1. ప్రత్యేకంగా బ్రాహ్మీ సాహిత్యాన్ని అధ్యయనంచేసే ఉన్నత పట్ల భక్తుల స్థాయిలో నే గ్రాంథిక భాషలో బోధించడం సాధ్యంకానప్పుడు, వివిధ విషయాలను స్వల్పవ్యవధిలో నేర్చుకోవలసిన జూనియర్ కళాశాల స్థాయిలో గ్రాంథికభాష, బోధనాభాష గా వుండాలనడం అవివేకం.

2. కొందరు పెద్దలు ప్రముఖ రాష్ట్రంలోవున్న రాజకీయపరిస్థితిలోనూ వాదానికి మనుగులంగా ఉపయోగించుకు నేంత నీచస్థాయికి దిగజారడం విచారకరం

3. గ్రాంథికభాష బోధనాభాషకావటంవల్ల విద్యార్థి సృజనాత్మకశక్తి దెబ్బతినటమేకాక కేవలం అతని జ్ఞాపకశక్తిని కొలవేదిగా మాత్రమే విద్యావిధానం తయారవుతుంది.

అయితే తెలుగు అకాడమీ వాళ్ళు చేసే పాఠ్యగ్రంథాల భాషఅంతగా సంతృప్తి కలిగించేట్టుగా లేదు. క్రాపువెనక దాక్కున్న పీలికలాగ వ్యావహారికభాషా ప్రవాహం వెనక దాక్కున్న కొన్ని గ్రాంథిక రూపాలు భాషయొక్క సజీవత్వాన్ని దెబ్బతీస్తున్నాయి.

(శ్రీ రంగనాథాచార్యులు, హైదరాబాద్, తిలక్ రోడ్డులోని ఆంధ్రసారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. పం)

(తెన పేజీ తరువాయి)

కులాసాగా కాపురం చేసుకుంటున్నారు. అపుడపుడు, ప్రభాకర్ తండ్రికి వాళ్ళ సంపారం చూడడానికి రమ్మని వ్రాయడము, వాటిని తండ్రి చించిపారేయడం జరుగుతూండేది.

ఇటాకొంతకాలం జరిగినతర్వాతి... ఒకనాడు. వాన్నా! నాకు ఈ ఉద్యోగమైంది. పుమెక్స్ వెల్ ఫేర్ డిపార్టుమెంటులో" అని, లక్ష్మి అడ్డరు కాయి తెంచూపించింది. సీతారామయ్యగారు. అర్థంచూసి, అందులో "కాకినాడ"కు పోస్టింగ్ అన్న మాటచూసి,..... "కాకినాడలో పనిఅయ్యిందా వాడిదగ్గిరకు వెళ్ళడానికి వీలులేదు! నువ్వు హాస్టల్ లోఉండు! వెళ్ళినట్టు తెలిసిందా ఉద్యోగం మాన్పించేసి తీసుకొస్తాను" అని. ఓపందిరూపాయలు కూతురు కు ఖర్చులకై ఇచ్చి, కాకినాడకైలు ఎక్కించాడు.

లక్ష్మి, కాకినాడలోదిగి, ఎడ్రసు పెదుక్కుంటూ, పరాసరి అన్న గారింటి కెళ్ళి తలుపుతట్టింది. తలుపు తీసిన సుందరచూసూ, "అన్నయ్య! ఈవిడ అందానికి లొంగుంటాడు!" అని అనుకుంటూ, "నేనే! బదినా! లక్ష్మి నే! అన్నయ్య నా సంగతెప్పుడూ చెప్పలేదూ! నీకు! అనగానే..... ....

నువ్వాలక్ష్మి! చాలా పొడుగు, అయిన చెప్పారు! కాని, ఇప్పుడేగా చూడ్డం! అందుకని గుర్తుపట్టడం కొంచెం కష్టమైంది! "ఆ?" అంటూ లోపలికితీసుకెళ్ళి ఆదరించింది సుధ. లక్ష్మి ఎందుకు వచ్చిందో, తెలుసుకొని, హాస్టలులోనే ఉండటానికి నిర్ణయించిన మావగారిని తిట్టుకుని,.....

"ఇంకా! మావగారిలో మార్పు రాలేదా! లక్ష్మి! ఎన్నాళిలా కోపం పెట్టుకుంటారు! తెలిసో తెలియకో మేమే తప్పేశాం అనుకో! ఆమాత్రానికే మార్పుల్ని క్షమించి, ఆదరిస్తే ఎంత బాగుండును. అని నిట్టూర్చింది సుధ.

"అదేంలేదు బదినా! కేవలం మీవద్ద ఉండవద్దని అనలేదుకదా నాన్న! బంధాలు కాదుకదా ఎల్లకాలం ఇక్కడ ఉండడంఎందుకనీ అదీగాక, నాకు రోజూ డైముకి చేసి పెట్టడం కుదరదనీ, వేరే ఉండమన్నారుగాని, మీమీద కోపం చేతకాదు!" అని మాటమార్చింది లక్ష్మి.

"అదేం వీలులేదు! లక్ష్మి! నువ్వు మటుకు యిక్కడ ఉండాలి. హాస్టల్ భోజనం బాగుండదు. అని కిట్టుచెప్పకుంటుంటే, ప్రభాకర్ వచ్చి, ఆకస్మాత్తుగావచ్చిన చెల్లెల్ని చూసూ.....

హల్లో! లక్ష్మి! ఎప్పుడొచ్చావ్! ఏమిటిసంగతి! నాన్న గారింకా, మామీద కారాలు మిరియాలు నూరుతున్నారా? అసలు ఆయనకు తెలుసా! నువ్వు యిక్కడకు వచ్చినట్టు? అని అంటున్న అన్న గారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రెండుతోపులు, అన్నా వదినలతో సరదాగా గడిపి, హాస్టలుకి వెళ్ళిపోయింది లక్ష్మి.

* * *

కాలప్రవాహంలో, అయిదేళ్ళు గడిచాయి. ఓ రోజున, సీతారామయ్యగారికి....."మీరు తాత అయ్యారు! ఇప్పటికైనా, పంతంమాని, మనవణి పిల్చుకోకూడదా!" అన్న జవాబుతో రెండు ఫోటో కాపీలు పంపించాడు ప్రభాకర్.

సీతారామయ్యగారికి వృద్ధాప్యంపైపడుతున్నకొద్దీ ప్రతిచిన్నపనికీ తానే బయటికి వెళ్ళవలసొచ్చేప్పటికి కోపం చిరాకు ఎక్కువయ్యాయి కొడుకు దగ్గిరకు వెళ్ళి, పసి రామాలు అటూ కాలం గడుపుదామా అని అప్పుడప్పుడు అనిపించేది. అదీగాక మనవడు పుట్టాడు ఇంక వుండబట్టలేక ఓరోజున, సంచిలో నాలుగు జతల బట్టలు తీసుకొని, కాకినాడకు ప్రయాణంఅయ్యారు సీతారామయ్యగారు

కాకినాడలో రైలుదిగి రిక్షాలో యిల్లు వెతుక్కుంటూ వెళ్ళారు. సీతారామయ్యగారు.

గుమ్మానికి తగిలించిన కొడుకు నేమ్ బోర్డుచూసి. అదే తనకొడుకు యిల్లుగా గుర్తించి "అబ్బాయ్! ప్రభాకరం!" అంటూ పిలుస్తూ లోపలికెళ్ళారు. వెంటనే కోడలు తలుపుతీసి, హాలికి లట్టి గుర్తించి "అండి! మామయ్య!" అని ఆమ్మాయితన పంపోదిసూ లోపలికి పాదరంగా పిలిచింది.

ఇవేవీ ఆయన పట్టించుకోకుండా. "బాబువడేడీ! నాకు చూపించు!" అంటూ తొందరపడిపోతూ సీతారామయ్యగారు.

వెంటనే, లోపల ఉయ్యాలలో ఉన్న పిల్లవాణ్ని తీసుకువచ్చి మావగారికి అందించింది.

మెత్తగా, బొద్దుగా, తెల్లగా, ఆరోగ్యంగా ఉంటే తన మనవణ్ని చూసి మురిసిపోతూ శరీరమంతా ముద్దులతో నింపేసారు. సీతారామయ్యగారు

"ఏంపేరు పెట్టారమ్మా! బాబుకి! అని అడుగుతూంటే. అంతేలో సుధ మావగార్ని చూసూ.. మీరే రేమామయ్యా సీతారామ్! అంది.

తన పేరు మనవడికి పెట్టారని విని ఎంతో సంబరపడిపోతూ, "అమ్మాయ్! సుధా! నేను బజారుకెళ్ళివస్తాను. చెప్పి వెళ్ళి మనవడికి చాక్కాలు, లాగులు, మెళ్ళోకి గొలుసు, చేతులకు మురుగులు అన్నీకొని యింటికివచ్చి అన్నీ మనవడికి, తాను గా అలంకరించారు. ఇంతలో కొడుకు ప్రభాకర్ ఆఫీసునుండి యింటికి వచ్చిహాలులోకూర్చున్న తండ్రినిచూస్తూ ఆనందంతో పొంగిపోతూ.....

ఎప్పుడొచ్చారు! నాన్నా! అమ్మ కులాసాగాఉందా అమ్మని తీసుకురాలేదేం! యిన్నాళ్ళకు మామీద దయకలిగిందానాన్నా! అంటూ ప్రశ్నలమీద ప్రశ్న వేసున్న కొడుకును చూస్తూ.... "ఒరేయ్! నీకోసంకాదురా! నేనొచ్చింది నామనవణ్ణి చిన్న లాల్కొచ్చాడు" అంటూంటే....

పోనిలే! నాన్నా! ఈ పాపతో నైనా! అంతా ఒకటిఅయ్యాం! అని ప్రభాకర్ అంటూంటే ఇంటిలో "ఎప్పుడొచ్చారు! నాన్నా" అంటూ కూతురు లక్ష్మి కూడా పిచ్చింది ఆ సమయంలో పిచ్చిన కూతుర్ని చూసూ తెచ్చి పెట్టుకున్న కోపంతో

"నాకున్నకప్పి, ఇక్కడ కనుపన్నున్నన్నమాట! నాకెందుకు కొప్పలేదు! ఇక్కడికి వచ్చున్నట్టు! నా మాటంటే, మీకందరికీ లక్ష్యంలేదు" అని అంటూంటే.... "పోండి! నాన్నా! అని బుంగమూతిపెట్టింది. ప్రభాకర్ లోపలికి పిల్చి ఇలాఅంది సుధ "ఎవండి! నాతితివంట మావగారు తింటారోలేదో! కేరియర్ తీసుకురండి! అని అంటూంటే, సీతారామయ్యగారు అమాంతలు విని,....

"అమ్మాయ్! సుధా! మనవణ్ణి, నిన్నుచూడగానే నాకోపం అంతా పోయింది నీవినయం, నమ్రత నన్ను మన్నుణ్ణి చేసాయి. ఈరోజు! నీచేతివంట నంగుచిచూసి తీరవలసినదే!" అని అంటున్నా మావగార్ని చూస్తూ....

"కానీపు మీ అబ్బాయి తో మాట్లాడుతూండండి! మామయ్యక్కడంలో వంటచేస్తాను" అంటూ వంటింట్లోకనడిచింది. సుధ.

35సం॥ అనుభవము
పరి బీజము బుడ్డలు బీజమట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
ఎవరికులకు:
రే అండ్ కో అనుపత్రి
గౌలిగూడ నయబస్టీపోస్టు ఎదుట,
హైదరాబాద్-12
ఆఫీస్ ఫోన్: 42870. ఇంటిఫోన్: 45426.

(suos శ్రీ వాళ్ళు)

వాయుదూరయాత్రాసూచనం
STANDARD
వాయుదూరయాత్రాసూచనం
3 బాండ్లు ఆతివర్ధడపోర్టు
ఇవర్యాత్రాసూచనం ధరరుపాస్
3 లసరు 5/- పూర్తున
వాయుదూరాలలో అన్నిపాత్రతలకు ఉపయోగపడగలదు
AMBA AGENCIES(7) MODEL TOWN, DELHI-9

పారిశ్రామిక ప్రదర్శనం నిజామాబాద్
(హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీవారి ఆధ్వర్యంలో)
నిజామాబాదు పముఖ పౌరులు అధికార సహాయంతో
17-3-1970 నుండి 25-4-1970
తెలంగాణా ప్రాంతంలో గొప్ప వ్యాపార కేంద్రమైన నిజామాబాద్ లో. పారిశ్రామిక ప్రదర్శనంలో తమ స్టాల్స్ ప్రారంభించి: వారి ఉత్పత్తుల ప్రముఖతకు, అమ్మకానికి వ్యాపారస్థులు పారిశ్రామికులు పెట్టుబడిదారుకు పదనకాశం
ప్రాస్పెక్టసులు కార్యదర్శి, ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ, నిజామాబాద్ నుండి పొందవచ్చును.
జిల్లాకలెక్టర్ అండ్ ప్రెసిడెంట్
ఎగ్జిబిషన్ సొసైటీ నిజామాబాద్.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్
(మహారాష్ట్ర స్టేట్ టెక్నికల్ బోర్డువారిచేగుర్తించబడింది)
మరియు
(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్) (ఐ)
హిమాయత్‌నగర్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి ఎదుట)
హైదరాబాద్-29
హెచ్. ఎస్. సి. ఎస్. ఎస్. సి. సి. యు. సి లేదా ఎస్. హెచ్. ఎస్ సి. టి. ఎస్. సి మెరిట్‌లో పరీక్షల్లో ఉత్తీర్ణులైన బాలబాలికలు ఉద్యోగులు, నిరుద్యోగులు. రూరల్ సెకండరీ పాస్ అభ్యర్థులు దిగువ తెల్పిన కోర్సులలో ప్రవేశం పొందుటకు కొరకు పిల్లు మాత్రమే అలవు
మహారాష్ట్ర స్టేట్ టెక్నికల్ బోర్డు రేడియో ఇంజనీర్స్ టి.వి. సర్వీస్ మెంట్ ఆఫ్ ఇండియాగా సివిల్ మెకానికల్ - డ్రాఫ్ట్స్‌మన్ ఆటో మోటార్, రేడియో, టెలికమ్యూనికేషన్. టెలిఫోన్ ఆపరేటర్ ఎలక్ట్రికల్, సూపర్ వైజర్ అండి రేడియో ఆఫీస్ కోర్సులు అన్నీ ఒక సంవత్సరమే.
మరియు
ఎ. ఎమ్. ఐ. ఇ గ్యాడ్యుయేట్ షిప్ కోర్సులు (1) స్టూడెంట్ షిప్ సెక్షన్ (ఎ) అండ్ (బి) సివిల్ ఎలక్ట్రికల్, మెకానికల్ టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఐ. టి. ఐ (ఎ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (బి) కెమికల్ ఇంజనీరింగ్ (సి) మెటల్ ఇంజనీరింగ్ (డి) ఎలక్ట్రానిక్ అండ్ రేడియో ఇంజనీరింగ్ (యి. కె.) గ్రాడ్యుయేట్ షిప్ కోర్సులన్నీ కేంద్రప్రభుత్వం యు. పి. ఎస్. సి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వారు గుర్తించినవే. యూనివర్సిటీ ఇంజనీరింగ్ డిగ్రీ బి.ఇ.కి సమానమైనది
రాష్ట్ర సాంకేతికబోర్డు ఎల్. కె. ఇ. ఎల్. ఎమ్. ఇ. ఎల్. ఇ. ఇ. ఎలక్ట్రికల్ రేడియో టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిప్లమాలు సర్టిఫికెట్ లఅర్హులు రూలస్ ప్రకారం. ఆంధ్రప్రదేశ్, పి. డబ్ల్యు. డి. వర్క్స్ షాప్, టెక్నికల్ సర్టిఫికేట్‌బోర్డు ఆర్. టి. సి. ఎక్స్ కె హైదరాబాద్‌లలో ప్రయోగశాల సౌకర్యాణ ఏర్పాటులవు. ప్రాస్పెక్టసులు కొంటుకువచ్చి రు. 2.00 మరియు పోస్టు ఖర్చు రు 2.50.
రాజేశ్వర్‌రావు కాచె, బి. ఇ. ఏ. ఎమ్. ఐ. ఇ (ఐ) ప్రిన్సిపాల్
(ad-venture).

బెర్ట్రాండ్ రస్సెల్

బెర్ట్రాండ్ రస్సెల్ అందించిపోయిన భావ సంపదల విలువను ఏ దృక్పథం లోంచి తేల్చడానికి ప్రయత్నించినా తగవు రాకుండా వుండదు. ఆయన వైరుధ్యాల పుట్ట. ఒకప్పుడు ఉదారవాదినిగా, ఇంకొకప్పుడు సోషలిస్టునుగా మరొకప్పుడు నాస్తిక వాదినిగా వేర్వేరు కాలాలలో వివిధంగాభావించుకొన్నట్లు అయనే చెప్పారు. అయితే సర్వప్రధమంగా మానవ్యక్తిస్వాతంత్ర్య వాదిని అన్నారు.

ఇవాన్ తుర్గెనేవ్ వ్రాసిన తండ్రులు కొడుకులు' తన మనస్సును బాగా ఆకట్టుకొన్న పుస్తకం అని రస్సెల్ అన్నారు. నవలలోని ప్రధాన పాత్ర బజరోవ్‌లో ఆయన "నూతన ప్రపంచాన్ని నిర్మించగల మనిషిని" చూశారు.

విధ్వంసకవాది అయిన బజరోవ్‌ను యీ విధంగా విలువకట్టడం ఆయనలోని ఆరాచక, పరస్పర విరుద్ధ లక్షణాలకుగల మూలమేనని చెప్పవచ్చును.

ఆయన ఆదర్శవాద తాత్వికభావాల మంచి చెడ్డలను ఇక్కడ చర్చించబోవడం లేదు. గణిత శాస్త్రాభివృద్ధిలో ఆయన పాత్రనుగాని, సాహిత్యానికి నోబుల్ బహుమతి పొందిన ఆయన సాహిత్య ప్రతిభనుగాని గురించి ఇక్కడి వ్రాయబోవడంలేదు. ఆయన రాజకీయ అభిప్రాయాలను గురించి మాత్రమే చెప్పదలచాను. పెద్ద కుటుంబాలకు చెందిన తొయన పాతకాలపు మంచిని నిరాకరించారు. బూర్జువా నాగరికత విలువలు గూర్చిన ఆతీశరయోగ్యతలం ఖండించారు. అవినీతికరమైన ధన ప్రపంచాన్ని ఘాటుగా, నిశితంగా నిమర్శించారు. కాని, దానిస్థానానే సోషలిజం రావడాన్ని ఒప్పుకోలేక పోయారు.

అణ్వాస్త్రయుగంలో యుద్ధం ప్రయోజనకారి కాదని చాలమంది జనాన్నీ, రాజకీయ వేత్తలనూ అంగీకరింపచేసిన వ్యక్తిగానే నేడు రస్సెల్‌ను ప్రజలు ఎరుగుదురు.

"ప్రపంచ పరిజ్ఞానము" అణుయుద్ధము అనే తమ పుస్తకంలో ప్రపంచాన్ని స్థేమం అలుముకొన్న దనిచ వ్రాశారు. ఆ అంటుతోగాన్ని వదల్చుకోవేందుకు అన్నివేళలా ఏకం కావాలి. ఈ లక్ష్యసాధనకు పలవ తెగ దేశంలోకన్న పొరుగుదేశంలో ఎక్కువ మంది చచ్చిపోతారులేయని సంతృప్తి కనబరచే వాళ్ళుండరు. అయితే అణుబాంబు ప్రమాదం స్థేమకన్నా భయంకరమైనది. కాని, సర్వజన ప్రమాదకరమైన దీనిని ఎదుర్కొనేందుకు దేశాలన్నీ కలియడంలేదు. ...

ఈ పరిస్థితులలో "మానవునికి భవిష్యత్తు వుంటా?" బెర్ట్రాండ్ రస్సెల్ వ్రాసిన నుతో పుస్తకం పేరు అది. పాశ్చాత్య ప్రపంచాన్ని చిత్రమైన మృత్యువాంచ పట్టుకొంది. ఎందుకో చెప్పలేము. అణుయుద్ధ భీతి త్వాల సమాచారం ఇంతవరకు పాశ్చాత్య ప్రభుత్వాలచేత దానిని వ్యతిరేకింపచేయలేదు. ప్రజాభిప్రాయంలో కూడ ఆ విధమైనమార్పు ఏమీలేదు" అనిపి

-గెన్నడీ గెరాసిమోవ్

స్తూంది అంట